Press Clippings - 02.07.2012

New Director for ECIL

HYDERABAD: P. Sudhakar has taken over as Director (Technical) of the Electronics Corporation of India Limited (ECIL). An electrical engineering graduate from NIT Warangal, Mr. Sudhakar held the post of Executive Director (Defence Systems Group) in ECIL prior to his new posting. He started his career with ECIL as a technical officer in 1979 and held several important positions before being elevated as Director, according to a press release. –Staff Reporter

The Hindu

Sudhakar is Director (Technical) of ECIL

Hyderabad, June 30

Electronics Corporation of India Ltd (ECIL) has appointed Mr P. Sudhakar as Director (Technical). He has been holding the post of Executive Director (defence systems group) at the company, which is under the Department of Atomic Energy, before taking over this new responsibility. Mr Sudhakar joined the Hyderabad-based manufacturer of key electronic systems for the strategic sectors in 1979. A graduate in Electrical Engineering from National Institute of Technology, Warangal, he had been in charge of various activities such as R&D, project management, manufacturing, and so on, a release from ECIL said. — **Our Bureau**

Business Line

New ECIL director

P Sudhakar has assumed charge as director (technical) of ECIL, a PSU under the department of atomic energy. Earlier, he was the executive director (defence systems) at the same company. He is an NIT graduate. TNN

Times of India

P. Sudhakar, assumes office as director (technical) of Electronics Corporation of India Ltd

Deccan Chronicle

Sudhakar is Director of ECIL

Hyderabad: P Sudhakar, executive director (defence system group) of the ECIL, took charge as director (technical). The ECIL is a public sector undertaking under the Department of Atomic Energy. P Sudhakar, a graduate in electrical engineering from the NIT, Warrangal, holds a master's degree in integrated electronics and circuits from IIT Delhi.

He began his professional career with the ECIL as a technical officer in 1979.

Indian Express

ఈసీఐఎల్ టెక్నికల్ డెరైక్టర్‌గా సుధాకర్

కుషాయిగూడ, న్యూస్‌లైన్: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈసీఐఎల్ టెక్నికల్ డెరైక్టర్‌గా పి.సుధాకర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు డిఫెన్స్ సిస్టమ్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డెరైక్టర్‌గా పనిచేసిన ఆయన 1979లో టెక్నికల్ ఆఫీసర్‌గా సంస్థలో చేరారు. ఈసీఐఎల్‌లోని ఆర్‌అండ్‌డీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, మ్యానుఫాక్చరింగ్ తదితర విభాగాల్లో పనిచేసి..అణు ఇంధనశాఖ చేపట్టిన ప్రాజెక్టుల్లో విశిష్టసేవలందించారు.

Sakshi

ఇసిఐఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా సుధాకర్

హైదరాబాద్ (ఆన్‌లైన్): ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఇసిఐఎల్) టెక్నికల్ డైరెక్టర్‌గా పి సుధాకర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు కంపెనీలో ఈయన డైరెక్టర్ (డిఫెన్స్ సిస్టమ్స్ గ్రూప్)గా పని చేశారు. శనివారంనాడు సుధాకర్ కొత్త బాధ్యతలు స్వీకరించారు. 1979లో ఇసిఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్‌గా చేరిన సుధాకర్ ఎలక్ట్రానిక్స్ రంగంలో వివిధ హోదాలలో పని చేశారు.

Andhra Jyothi

ఈసీఐఎల్ డైరెక్టర్ టెక్నికల్ అధికారిగా సుధాకర్

కుషాయిగూడ, జూన్ 30 (టీ మీడియా) : కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్ కంపెనీ టెక్నికల్ డైరెక్టర్‌గా కె.సుధాకర్ నియమితులయ్యారు. శనివారం ఈసీఐఎల్ కంపెనీలో డైరెక్టర్ టెక్నికల్‌గా పదవీ బాధ్యతలు సుధాకర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గతంలో సుధాకర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు.

Namaste Telangana

ఈసిఐఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా సుధాకర్

కాప్రా, (వి.వి) : ప్రతిష్ఠాత్మక ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐఎల్) లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్‌గా పి.సుధాకర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకు ముందు ఇదే సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రక్షణ శాఖ పరికరాల విభాగం)గా వ్యవహరించారు. ఆయన వరంగల్ ఎన్ఐటి (పూర్వపు ఆర్ఈసి)లో ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ చదివారు. తరువాత ఢిల్లీలోని ఐఐటిలో మాస్టర్ ఎలక్ట్రానిక్స్ ఇంటిగ్రేటెడ్ కోర్సు పూర్తిచేశారు. విదేశాల్లో మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంను అభ్యసించారు. సుధాకర్ ఈసిఐఎల్‌లోనే 1979లో సాంకేతిక అధికారిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన వివిధ విభాగాల్లో పనిచేశారు. వృత్తిపట్ల అంకితభావంతో 33 ఏళ్ళపాటు ఈసిఐఎల్‌కు విశేషమైన సేవలందించారు. ప్రతిభావంతుడైన సుధాకర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీలో నిపుణుడు. పరిశోధన, అభివృద్ధి, పరికరాల తయారీ వంటి అతిముఖ్యమైన విభాగాలకు ఆయన ఇంచార్జ్‌గా రాణించారు. ఈసిఐఎల్ చేపట్టిన వ్యూహాత్మక కీలకమైన ప్రాజెక్టుల్లో సుధాకర్ పాత్ర విస్మరించరానిది. అలాగే అణు, రక్షణ శాఖ ప్రాజెక్టుల రూపకల్పన, సకాలంలో అందజేయడం సుధాకర్ పనితీరును తెలియజేస్తుంది. ఇంతటి ప్రతిభాశాలిని ఈసిఐఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా నియమించడం సంస్థ భవిష్యత్తులో మరింతగా దేశానికి సేవలందించే విషయంలో అనుమానంలేదు.

Visalandhra

ఈసీఐఎల్ సాంకేతిక సంచాలకునిగా సుధాకర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ సాంకేతిక సంచాలకుని (టెక్నికల్ డైరెక్టర్)గా పి.సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల వరకూ ఆయన డిఫెన్స్ సిస్టమ్స్ గ్రూపునకు కార్యనిర్వాహక సంచాలకునిగా వ్యవహరించారు. వరంగల్ ఆర్ఈసీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఐఐటీ-ఢిల్లీలో ఎలక్ట్రానిక్స్‌లో పీజీ విద్య నభ్యసించిన ఆయన 1979లో ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్‌గా చేరారు. గత 33 సంవత్సరాల్లో ఆర్‌అండ్‌డీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ తదితర పలు కీలక బాధ్యతలను ఆయన నిర్వర్తించారని ఈసీఐఎల్ వెల్లడించింది. ఈసీఐఎల్ చేపట్టిన అణు, రక్షణ ప్రాజెక్టుల్లో సుధాకర్ భాగస్వామిగా ఉన్నట్లు పేర్కొంది.

Enaadu - business

నియామకం

పి.సుధాకర్

కుషాయిగూడ, న్యూస్‌టుడే: ఈసీఐఎల్ కంపెనీ బోర్డు డైరెక్టర్ ఆఫ్ డైరెక్టర్‌గా పి.సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా ఈసీఐఎల్ కంపెనీలో సుధాకర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ఈ మేరకు సుధాకర్‌కు ఈసీఐఎల్ యాజమాన్యం, ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు అభినందనలు తెలియజేశారు.

Enaadu - Local